
nipuna
Every Wednesday Free Supplement
05.
6 నవంబర్ 2024
పేజీలు 8

### 4కే వీడియో ప్రసారాలు

లేజర్ కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించి మొదటిసారి అంతరిక్షంలోకి 4కే వీడియో ప్రసారాలను చేయగలిగినట్లు నాసా జూలై 25న వెల్లడించింది. ఈ ప్రసారాలను ఆకాశంలోని ఓ ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్), తిరిగి అక్కడి నుంచి భూమి పైకి చేపట్టారు. ఆర్టెమిస్ మిషన్స్‌లో భాగంగా చంద్రుడిపైకి నాసా వ్యోమగాముల్ని పంపనున్నది. ఇందుకు సంబంధించి ప్రత్యక్ష ప్రసారాలు ఈ ప్రయోగంతో సాధ్యమవుతాయని నాసా తెలిపింది. వ్యోమగాముల ఆరోగ్యం, కార్యాచరణను సమన్వయం చేయడానికి ఈ ప్రత్యక్ష ప్రసారాలు కీలకమవుతాయి.

# క్యాట్‌లో డేటా, లాజిక్

- ***క్యాట్ (CAT) అంటే కామన్ అడ్మిషన్‌టెస్ట్***
- ***సాధారణంగా ఈ క్యాట్‌ను రెండు రకాల విద్యార్థులు అటెంప్ట్ చేస్తారు. క్వాంటిటేటివ్, వెర్బల్ సెక్షన్స్‌లో పట్టులేని వారిని రకం-(ఎ)గా అనుకుందాం.***
- ***డాటా ఇంటర్‌ప్రిటేషన్, లాజికల్ రీజనింగ్ (డీఐఎల్‌ఆర్) రకం-(బి)గా అనుకుందాం.***
- ***డీఐఎల్‌ఆర్‌లో రెండు రకాల (ఎ, బి) విద్యార్థులకు క్లిష్టతరమైనదనే చెప్పాలి.***
- ***ఈ అభిప్రాయం పరీక్షలో వారిచ్చే అతి కఠిన ప్రశ్నల వల్ల ఏర్పడినది కాదు.***
- ***నూతన విధానాలతోనే కాకుండా, విద్యార్థులను సందిగ్ధ స్థితికి చేరే విధమైన ప్రశ్నలు తారసపడటం వల్ల ఏర్పడినదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.***
- ***మరి ఈ సెక్షన్‌లో ఎలా విజయం సాధించాలి? భయపడకుండా ఎలా ఎదుర్కోవాలి? ఎలాంటి టిప్స్ పాటిస్తే డీఐఎల్‌ఆర్‌లో సక్సస్ సాధించగలం?***
- ***నైపుణ్యం, నిరంతర అభ్యసన వల్ల వల్ల డాటా ఇంటర్‌ప్రిటేషన్ లాజికల్ రీజనింగ్ సెక్షన్‌లో సులభంగా విజయం సాధించవచ్చు. అదెలాగో సవివరంగా తెలుసుకుందాం..***



### ఏ టాపిక్.. ఎందులో..?

**డీఐ (DI)**

- కేస్‌లెట్స్
- రీజనింగ్–బేస్డ్ డీఐ
- గేమ్స్/టోర్నమెంట్స్
- మ్యాగ్జిమా, మినిమా
- టేబుల్స్, నెట్‌వర్క్స్
- లైన్/బార్/స్కాటర్ గ్రాఫ్స్/పై చార్ట్స్

**ఎల్‌ఆర్ (LR)**

- పజిల్స్–డిస్ట్రిబ్యూషన్, సెలక్షన్స్, కంపారిజన్స్
- పజిల్స్–సీటింగ్ అరెంజ్‌మెంట్స్
- క్వాంటిటేటివ్ బేస్డ్ రీజనింగ్
- వెన్ డయాగ్రమ్స్
- క్యూబ్స్, బైనరీ లాజిక్




### టాప్ సీక్రెట్ ఇదే

- క్యాట్‌లో డీఐఎల్‌ఆర్ సెక్షన్‌లో ఎలాంటి ప్రశ్నలు వస్తున్నాయి, వాటి కాఠిన్యతపై సదరు విద్యార్థికి ఉన్న అవగాహన, అభ్యసనను అనుసరించి ఈ సెక్షన్‌లో మార్క్స్ ఆధారపడి ఉంటాయి.
- ప్రాబ్లమ్ సాల్వింగ్ అనేది ఏదో ఒక సంబంధిత సెక్షన్‌వారికి మాత్రమే పరిమితమైనది కాదు.
- మ్యాథ్స్, ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ వంటి మరేఇతర స్ట్రీమ్స్ వారైనా ఈ అభ్యసన వల్ల లబ్ధి పొందుతారు.
- ఈ విధమైన అభ్యసనతో పరీక్షలో కఠినమైన ప్రశ్నలను సులువుగా సాల్వ్ చేయడమే కాకుండా, ఊహించని ప్రశ్నలు ఎంత కఠినంగా వచ్చినా ఎదర్కోగల ధైర్యాన్ని ఇస్తుంది. దీంతో సెట్‌ను క్రాక్ చేయొచ్చు.
- ప్రశ్నల కాఠిన్యతను పెంచి విలువైన సమయాన్ని వెచ్చించడం కోసం కొత్త ప్రశ్నలను ఎప్పటికప్పుడు విద్యార్థులపై గురిపెడతారు. అందుకే ఈ సెక్షన్ విద్యార్థులను భయానికి గురిచేస్తుంది.
- ఎవరు చెప్పినా, ఎంత చెప్పినా చివరి మాట ఒక్కటే.. ప్రాక్టీస్ మాత్రమే ఈ టఫ్ సెక్షన్ నుంచి సులభంగా గట్టెక్కించగలదు.



### లాజికల్ రీజనింగ్

- లాజికల్ రీజనింగ్ అనేది డీఐఎల్‌ఆర్ సెక్షన్‌లో చాలా ప్రముఖ పాత్ర పోషిస్తుంది.
- రీజనింగ్ సామర్థ్యం, ఇచ్చిన ఆర్గ్యుమెంట్స్‌ని అర్థం చేసుకోవడానికి ఇది ఒక సాధనంగా ఉపయోగపడుతుంది
- ప్రిపరేషన్‌కు ఉపయుక్తమయ్యే వారి కోసం ఉపయోగపడే కొన్ని పదాలు ఇవి..

- కన్సిస్టెన్సీ
- నెగేషన్
- టాటోలజీ
- లాజికల్ రిలేషన్
- సబ్జెక్ట్
- ప్రిడికేట్
- ఇండక్టివ్ రీజనింగ్
- డిడక్టివ్ రీజనింగ్
- ప్రూఫ్
- ప్రొపోజిషన్స్
- ఎగ్జియోమ్
- కాంట్రడిక్షన్
- కరోల్లరీ
- నాన్ సెక్విటర్
- పారడాక్స్


### ఈ స్కిల్స్ చాలు..

**1. క్లిష్టమైన డేటాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్థం చేసుకోవడం**

- ఇచ్చిన డేటాను చూసి కంగారు పడకుండా ప్రశాంతంగా పరిశీలించి, అర్థం చేసుకోవాలి.
- నిరంతర అభ్యసనం వల్ల ఈ స్కిల్ అలవాటవుతుంది. ప్రాక్టీస్‌లో వివిధ రకాల క్లిష్టమైన అంశాలను చేర్చుకోవడం వల్ల కఠినమైన ప్రశ్నలను సులువుగా అర్థం చేసుకోగలుగుతారు.
- ముందుగా స్టడీ మెటీరియల్‌లో ఉన్న డీఐఎల్‌ఆర్ సెట్స్‌ను సాల్వ్ చేయడం ప్రారంభించాలి.
- ఇలా స్టడీ మెటీరియల్‌లో ఉన్న సెట్స్ పూర్తి చేయాలి. తర్వాత ఆన్‌లైన్‌లో ప్రాక్టీస్ టెస్ట్‌లు ప్రారంభించాలి.

**2. క్యాలిక్యులేషన్స్‌ను త్వరగా చేయడం**

- ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్‌లు రాస్తున్నాం అనేది మాత్రమే కాకుండా.. క్యాలిక్యులేషన్స్‌ను ఎంత కచ్చితంగా, ఎంత త్వరగా చేస్తున్నాం అనేదానిపై విద్యార్థులు దృష్టి సారించాలి.
- చిన్న చిన్న కూడికలకు కూడా చిత్తుకాగితంపై గీతలు గీసే స్థాయివారికి ఈ స్కిల్ కష్టంగా ఉండవచ్చు. కానీ ఈ స్కిల్ అలవాటైతే క్లిష్టమైన క్యాలిక్యులేషన్లను సులభంగా చేయవచ్చు.






### వ్యూహాన్ని ఇలా ఛేదించండి..

- ఇచ్చిన సమాచారాన్ని సమగ్రంగా అర్థం చేసుకొన్నప్పుడే సెట్ ఆధారిత ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయవచ్చు.
- సరైన సమాధానాన్ని టైప్ చేసే ముందు ఒకటికి రెండు సార్లు అర్థవంతంగా ఉందా.. లాజికల్‌గా సరిపోలుతుందా లేదా అని సరిచూసుకోవాలి.
- పరీక్షలోని అన్ని ప్రశ్నలకు సరిపడా సమాచారం పొందలేకపోతే తమకు తెలిసిన సమాచారంతో వీలైనన్ని ప్రశ్నలను అటెంప్ట్ చేయాలి.
- ఈ పద్ధతి వల్ల విద్యార్థులు టఫ్ సెట్‌ను సైతం ఎదుర్కొని సరైన మార్గంలో, సరైన సమాధానంతో సాల్వ్ చేస్తే మంచి మార్కులతో పాసవచ్చు.
- ఇలా చేయాలంటే ముందు విద్యార్థులు 'టఫ్' అంటున్న సదరు కష్టమైన ప్రశ్నలను తరచూ ప్రాక్టీస్ చేసి ఉండాలి.
- అప్పుడే పరీక్షలో ఎంతటి క్లిష్టమైన ప్రశ్నలకైనా వీలైనంత త్వరగా సమాధానాన్ని రాసే వీలుంటుంది.

### మార్కింగ్ స్కీం..



- ప్రతి సరైన ప్రశ్నకు మూడు మార్కులు, అలాగే తప్పు జవాబుకు ఒక నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
- ఫిల్ ఇన్ ది బ్లాంక్స్‌కు ఈ సూత్రం వర్తించదు. కాబట్టి ఇందులో పెనాల్టీ లేదు.
- మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు చోటు లేదు. విద్యార్థులు వారి జవాబును టర్మ్/నంబర్‌గా టైప్ చేయాల్సిందే.

### 2023- క్యాట్‌లో డీఐఎల్‌ఆర్

- 2023 క్యాట్‌లో డీఐఎల్‌ఆర్ సెక్షన్‌లో ఏ విభాగానికి ఎన్ని మార్కులు కేటాయించారో పరిశీలిద్దాం.
- మొత్తం ప్రశ్నలు : 20
- ఎంసీక్యూలు : 14
- నాన్ ఎంసీక్యూలు : 6
- సెక్షనల్ టైం లిమిట్ : 40 నిమిషాలు
- డిఫికల్టీ లెవల్ : మధ్యస్థం – కఠినం
- సాల్వింగ్‌కు సాధ్యపడేలా ఉన్న ప్రశ్నలు : 8–9

అవసరాల వేంకట సాయిఈశ్వర్